నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | జనవరి 30, 2025 | www.navatelangana.com

మోటార్ వెహికల్ చట్టాన్ని ఉపసంహరించాలి

- ఆటో యూనియన్ నాయకుల డిమాండ్



నవ తెలంగాణ - మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మన్నెంకొండ చౌరస్తాలో జనరల్ బాడీ సమావేశం జరుపుకొని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మోటార్ వెహికల్ చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ హాజరై ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా ప్రభుత్వం తీసుకువచ్చిన మోటార్ వెహికల్ చట్టం వల్ల ఆటో డ్రైవర్లు ఏ ప్రమాదానికి గురైన డ్రైవర్లే కారణమని డ్రైవర్లకు ఏడు సంవత్సరాల జైలు శిక్ష ,పది లక్షల జరిమానా విధిస్తూ చట్టం తేవడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. మోటార్ రంగంలోని అన్ని రకాల డ్రైవర్లు పోరాడి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని వెనక్కి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇందులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అడవి వెంకటాపూర్ హనుమంతు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఐక్యంగా ప్రభుత్వాల విధానాలపై పోరాడాలని ,రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు తక్షణం రూ. 15000 సంవత్సరానికి ఇవ్వాలని, ఆటో డ్రైవర్లకు ట్రాన్స్పోర్ట్ బీమా రూ.10 లక్షలు చేయించాలని , డ్రైవర్లకు భద్రత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షు కార్యదర్శి బాబులు, సాయిలు ,బాలకృష్ణ, రాము ,నరసింహులు, శ్రీనివాసులు, రాజు కృష్ణ పాల్గొన్నారు.

నిర్దేశిత గడువులోగా..

అనుమతులను మంజూరు చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు.. నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు.బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. టి ప్రైడ్ ద్వారా షెడ్యూల్డ్ కులాల వారికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్ వాహనాలు 6 మందికి ,షెడ్యూల్డ్ తెగల వారికి 17 మందికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్స్ కు, ,మారుతి డిజైర్,ఇతర వాహ నాలకు, పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ లో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ పి.ప్రతాప్ రెడ్డి, ఎల్.డి. ఎం.భాస్కర్, భూగర్భ జల వనరుల శాఖ డి.డి.రమాదేవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు .జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రీన్ ఇండస్ట్రియల్ సెజ్ లో రా వాటర్ సరఫరా పై సమావేశంలో చర్చించారు.గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ వెల్ఫేర్ అసోసి యేషన్ టి.జి. ఐ. ఐ.సి.వి.సి అండ్ ఏం.డి కి,పరిశ్రమల శాఖ జి.ఎం.కు మిషన్ భగీరథ ద్వారా రా వాటర్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు నివేదించారు. ఈ అంశంపై సమావేశం లో చర్చించారు. టి.జి. ఐ ఐ సి ద్వారా వాటర్ సరఫరా కు కావలసిన నిధులు త్వరగా మంజూరు చేస్తే పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించారు. ఉద్యోగాలు కోరే నిరుద్యోగులు, ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు www.tsdeet.com lo నమోదు చేసుకో వాలని తెలిపారు. జిల్లాలో ఎగుమతి కి బంగిన పల్లి మామిడిపండు ను సమావేశంలో నిర్ణయించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి డైరెక్టర్ జనరల్ పారెన్ ట్రేడ్ హైదరాబాద్ కు,కమిషనర్ కు పరిశ్రమల శాఖ కి పంపించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఏఈఓకి ఘన సన్మానం



నవతెలంగాణ - నవాబ్ పేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ విజయేంద్ర బోయి చేతులమీదుగా ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న గౌతమిని ఆ క్లస్టర్ నాయకులు సిద్దోటం, తీగలపల్లి, కాకర్లపహాడ్,గ్రామాల మాజీ సర్పంచులు, రైతుబంధు కన్వీనర్లు రైతులు పాల్గొని కాకర్లపహాడ్ రైతువేదికలో సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగ రీత్యా గౌతమి సేవలను గుర్తించి పురస్కారం లభించడం అభినందనీయం అని ఆమె సేవలను కొనియాడారు. ఉద్యోగంలో చెరగని ముద్ర వేసుకున్న గౌతమి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని రైతులకు మరిన్ని సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం కృష్ణయ్య నర్సింహులు వెంకటేష్ బాలకిష్టయ్య సుబాన్ చారి మాదవులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి తరలిన దండోరా నాయకులు



నవతెలంగాణ - బాలానగర్

మహబూబ్‌నగర్ జడ్చర్ల నియోజకవర్గంలోని చంద్ర గార్డెన్‌లో నిర్వహించిన మందకృష్ణ మాదిగ సమావేశానికి బుధవారం బాలానగర్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శేఖర్ అధ్యక్షతన మండలం నలుమూలల మండల నలుమూలల నుంచి అనేకమంది ఎమ్మార్పీఎస్ నాయకులు తరలి వెళ్లారు. తమ సమస్యలు పరిష్కారం కోసం డప్పు దరువుతో దాదాపు 100 మందికి పైగా కార్యకర్తలు , అభిమానులు తరలి వెళ్లారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని ఈద్గాన్ పల్లి గ్రామపంచాయతీకి చెందిన కాగుల వీరయ్య యాదవ్(80) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్‌యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5000లు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. రాజాపూర్ మండలం ఖానాపూర్ గ్రామనికి చెందిన కుమ్మరి నర్సిములు(71) మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఆయన అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5000ల ఆర్థిక సహాయన్ని యువ సేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్, అలివేల శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి, అభిమన్యు యువ సేన మండల ఉపాధ్యక్షులు రామని రాఘవేందర్, కాగుల రాములు, యాదవ్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కాగుల చెన్నయ్య యాదవ్, జవాజీ శివ కుమార్ యాదవ్, కాగుల మహేందర్ యాదవ్, కాగుల శ్రీశైలం యాదవ్, శంకరయ్య యాదవ్, ముస్తాఫా, శేఖర్, శ్రీకాంత్, యాదయ్య, అంజి, లింగం, కృష్ణయ్య బీఆర్ఎస్ నాయకులు, అభిమన్యు యువసేన సభ్యులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీలోకి..

పుట్ట ఆంజనేయులు, వర్దం పర్వతాలు



నవతెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జనవరి 25 నుంచి 28 వరకు జరిగిన రాష్ట్ర మహాసభల్లో సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ సభ్యులుగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా పుట్ట ఆంజనేయులు, వర్దం పర్వతాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2024 నవంబర్ నెలలో జరిగిన సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా మూడవ మహాసభల్లో సీపీఐ(ఎం) నూతన జిల్లా కార్యదర్శులుగా పుట్ట ఆంజనేయులు, వర్దం పర్వతాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిద్దరూ కార్మిక సంఘాలతో పాటు సీపీఐ(ఎం)లో కీలక పత్ర పోషించారు. ఇప్పుడు రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికల రావడంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పార్టీ కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. రాబోయే కాలంలో సీపీఐ(ఎం) పార్టీని మండలాలకు విస్తరించాలని కృషి చేస్తామని సహచరులు ,జిల్లా కమిటీ సభ్యులు అందరం ఐక్యంగా సమిష్టి నిర్ణయం వ్యక్తిగత బాధ్యతతో సమస్యల పరిష్కారం కోసం,ఉద్యమాలు నిర్మిస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

నారాయణపేట , నాగర్ కర్నూల్ జిల్లాలకు..

రైల్వే కల నెరవేరేనా..?

- ఎన్నికల్లో ఆయుదంగా మార్చుకుంటున్న నాయకులు
- రైల్వే లైన్ లేక అభివద్ధికి దూరంగా ఉమ్మడి జిల్లా
- కేంద్ర బడ్జెట్లో ఈసారి రైల్వేలైన్ ప్రతిపాదన ఉంటుందా
- వలసల జిల్లాకు రైల్వే వరం అందేనా
- నిధులు కెటాయించి పనులు మొదలు పెట్టాలి రాజకీయ నాయకులు, ప్రజాసంఘాలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రెండు రాష్ట్రాల ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయం తగ్గించాలన్నది రైల్వే ప్రాజెక్టు ప్రధాన లక్ష్యంగా పనులు పూర్తి చేయాలని జిల్లా ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి అనేకసార్లు మొరపెట్టుకున్నారు. ప్రతిపక్షాలు సైతం రైల్వే లైన్ పై అధికార పార్టీని నిలదీస్తూనే ఉన్నారు. వలసల జిల్లా కరువుకు అలవాళంగా మారిన ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైల్వే సౌకర్యం ఏర్పడితే ఈ ప్రాంతం ఆర్థికంగా అభివద్ధి చెందుతుంది. పెట్టుబడులతో పారిశ్రామిక వెత్తలు ముందుకు వస్తారు. వలసలు తగ్గి పారిశ్రామికంగా అభివద్ధి చెందడంతో. అన్ని వనరులు ఉన్న నాగర్ కర్నూల్ వనపర్తి నారాయణపేనట జిల్లాలు అభివద్ధి చెందుతాయని జిల్లా ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్ లో నైనా ఆర్థిక శాఖ మంత్రి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైల్వే లైన్ల కోసం విధానపరమైన ప్రకటన చేస్తారని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో తొలి సెమీ హైస్పీడ్ కారిడార్ ఏర్పాటు అయితే సుదూర ప్రయాణం తగ్గు తోంది.. శంషాబాద్ - విశాఖపట్నం వయా సూర్యపేట, విజయవాడ మీదుగా రైల్వేలైన్‌ను ప్రతిపాదించారు. ప్రతిష్టాత్మకమైన ఈ ప్రాజెక్టులో భాగంగా విశాఖపట్నం నుంచి కర్నూలు వయా విజయవాడ, సూర్యపేట, నల్గొండ, కల్వకుర్తి, నాగర్ కర్నూలు మీదుగా కర్నూలుకు మరో కారిడార్ ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రాథమిక ఇంజినీరింగ్, ట్రాఫిక్ (పీఈటీ) సర్వే పూర్త యిందని, ఈ ఏడాది లోనే రైల్వే బోర్డుకు నివేదికలు అంద జేశారు. గతంలో అనేకసార్లు విజ్ఞప్తులు చేసినా ఫలితం శూన్యం. కర్నూలు నుంచి విశాఖపట్నం వయా సూర్యాపేట మీదుగా ప్రతిపాదించిన సెమీ హైస్పీడ్ కారిడార్ (రైలు మార్గం)లో ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఎనిమిది రైల్వే స్టేషన్లను ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీన్ని పూర్తి చేస్తే... తెలంగాణలో ఎక్కువ భాగం రైలు మార్గం ఉంటుందని చెప్పవచ్చు. కర్నూలు నగరం సమీ పంలో ఉన్న తుంగభద్ర నది, తెలంగాణలో ప్రవహించే కష్ణా నదులపై రైల్వే వంతెనలు నిర్మించి పనులు పనులు పూర్తి చేస్తే... రావాణ సౌకర్యం మెరుగు పడి ఈ ప్రాంత వాసు లకు పక్క రాష్ట్రం అయిన ఏపి, కర్నాటక ప్రాంతాలకు వ్యాపారం విస్తరించే అవకాశాలు ఉన్నాయి. ఈ రైలు వంతెనలు పర్యాటకులను ఆకట్టుకునేలా నిర్మిస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్ నుంచి విజయవాడకు చేరుకోవాలంటే ఎంత తక్కువ కాదన్నా 6 గంటలు పడుతుంది. అదే విశాఖకు చేరుకో వడానికి 8-10 గంటలకు పైగా సమయం పడుతుందని అంటున్నారు. సెమీ హైస్పీడ్ కారిడార్‌లో నడిచే రైళ్లు గంటకు 200 కి.మీ.కు పైగా వేగంతో దూసుకుపోతాయని, విశాఖకు నాలుగైదు గంటల్లో చేరుకోవచ్చని, విజయవాడకు రెండు మూడుగంటల్లో చేరుకునే అవకాశం ఉందని అధికా రులు పేర్కొంటున్నారు. కొత్త రైల్ పనులు ప్రారంభించడంతో పాటు హైస్పీడ్ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని జిల్లా వాసులు కోరుతున్నారు. డోర్నకల్ గద్వాల మీదగా నూతనంగా ఓ రైల్వే లైన్ ప్రతిపాదించారు. బడ్జెట్లో ప్రతిసారి సర్వే కోసం నిధులు కేటాయించి ఆ తర్వాత సైలెంట్ అయిపోతున్నారు. ఈ రైల్వే లైన్ వస్తే ఖమ్మం సూర్యాపేట నల్లగొండ నాగర్ కర్నూల్ వనపర్తి గద్వాల జిల్లాలకు భవన సౌకర్యం మెరుగవుతుంది. గత బడ్జెట్లో దక్షిణ మధ్య రైల్వే సైతం ఈ రైల్వే లైన్ కు ఆమోదం తెలిపింది. ఇటీవల రైల్వే సర్వే పనులు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఖమ్మం జిల్లా నుంచి కూసుమంచి మండలం నారాయణ గూడెం మీదగా కొత్తగూడెం వరకు కొత్తగూడెం నుంచి తుమ్మలపల్లి దగ్గర సర్వే పనులు జరిగాయని చెబుతున్నారు. సర్వే కోసం రూ. 7.40 కోట్లు విడుదల చేశారు. రైల్వే లైన్ 256 కిలో మీటర్లు 5530 కోట్ల ఖర్చుతో పనులు జరగాల్సి ఉంది. డోర్నకల్ గద్వాల లైన్ పూర్తయితే కూసుమంచి పాలేరు మోతే సూర్యాపేట భీమారం నల్లగొండ నాంపల్లి కల్వకుర్తి వనపర్తి కి రైల్వే మార్గశ వస్తుంది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే లైన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలను అభివద్ధికి తీసుకురావాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు మేధావులు కోరుతున్నారు.

కల్వకుర్తి ఆర్థికాభివృద్ధికి రైల్వే లైన్ అవసరం..



హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉన్న కల్వకుర్తి ఆర్థికంగా వృద్ధి చెందాలంటే రైల్వే లైను తప్పనిసరి. ముఖ్యంగా అర్బన్ సెమీ అర్బన్ రూరల్ పేరు తో జరిగే అభివృద్ధిని అందుకోవాలంటే రైల్వే లైను ఎంతో అవసరం.ముఖ్యంగా ఈ ప్రతిపాదనలు చేసిన కల్వకుర్తి నుండి వచ్చే రైల్వే లైనుకు నిధులు కెటాయించాలి. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక తీర్చడానికి తెలంగాణ ప్రభుత్వం తీవ్ర కృషి చేస్తోంది. ఎంపీ మల్లు రవి సైతం పార్లమెంటులో ప్రస్తావన చేశారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి రైల్వే లైను పూర్తి చేయడానికి అధిక నిధులు కెటాయించాలని కోరుతున్నారు.

- కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కల్వకుర్తి

బడ్జెట్ కేటాయించి పనులు ప్రారంభించాలి ..



11 సంవత్సరాలుగా అధికారాన్ని వెలగబెడుతున్న బిజెపి ప్రభుత్వం నాగర్ కర్నూల రైల్వే లైన్ పై చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు. మన ఎంపీ మల్లు రవి సైతం పార్లమెంట్లో నాగర్కర్నూల్ రైల్వే లైన్ పై మాట్లాడారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే బడ్జెట్లో నాగర్ కర్నూల్ రైల్వే ప్రతిపాదనకు సానుకూలంగా నిధులు కేటాయించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోని చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. లేనిచో ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.

- కూచుకుల్ల రాజేష్ రెడ్డి , ఎమ్మెల్యే , నాగర్ కర్నూల్ .

రైల్వే లైన్ నిర్మాణ పనులు చేపట్టాలి ..



అచ్చంపేట మీదగా గద్వాల మాచర్ల రైల్వే లైను ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలి. ప్రతి బడ్జెట్లో నిధులు కేటాయిస్తారని ఈ జిల్లా ప్రజలు ఆశిస్తే కేంద్ర ప్రభుత్వం ఆశల్లో నీళ్లు చల్లుతుంది. ఇప్పటికైనా చిరకాల వాంఛ అయిన రైల్వే లైన్ నిర్మాణం కోసం సరిపడే బడ్జెట్ కేటాయించాలి. ఈ ప్రాంత అభివద్ధికి సహకరించాలని కోరుతున్నాం.

- వర్దం పర్వతాలు , సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నాగర్కర్నూల్

బడ్జెట్ కేటాయించి పనులు ప్రారంభించాలి ..



వికారాబాద్ - కష్ణ రైల్వే లైన్ నిర్మాణ పనులు పేపర్ ప్రకటనకే పరిమితం అవతున్నాయి. ప్రతిసారి సర్వేలు ఆదేశాలు తప్ప అడుగు పడటం లేదు. బడ్జెట్లో నిధులు ఉంటాయని అనకుంటే ప్రతి ఏటా ఆశ ఆడి ఆశగానే మిగులుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో నిధులు కేటాయించి రైల్వే పనులకు శ్రీకారం చుట్టాలి. నారా యణపేటకు రైల్వే లైన్ వస్తే ఆర్థికంగా వ్యాపార పరంగా అన్ని రంగాల్లో అభివద్ధి చెందుతుంది.

- వెంకట్‌రాంరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి, నారాయణపేట.

రైల్వే లైన్ కు కేటాయింపులు జరగాలి..



నాగర్ కర్నూల్ - నారాయణపేట జిల్లాలో ఆర్థికంగా పారిశ్రామికంగా అభివద్ధి చెందాలంటే రైల్వే లైను తప్పనిసరి. రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని ఏండ్ల తరబడి ఉద్యమిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదు. నంద్యాల జడ్చర్లకొత్తపల్లి రైల్వే లైన్లకోసం చర్యలు తీసుకోవాలి. రైల్వేలైన్ లేకపోవడంతో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదు. రేపు ప్రవేశ పెట్టే రైల్వేబడ్జెట్లో నిధులు కేటాయించాలి.

- బాల్‌నర్సింహ, సీపీఐ జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

పోలీసుల భారీ బైక్ ర్యాలీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ డీ. జానకి ఆధ్వర్యంలో 200 మంది పోలీసు సిబ్బందితో భారీ బైక్ ర్యాలీ గడియారం చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా న్యూ టౌన్ మెట్టుగడ్డ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ విజయేందిర బోయి,. డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఇందిరా దేవి, విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరం అని అన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్లనే ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అందరూ హెల్మెట్, సీటుబెల్ట్ ధరించడం అలవాటు చేసుకోవాలి" అని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిరా దేవి మాట్లాడుతూ "రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజలు, అధికార యంత్రాంగం కలిసి పనిచేయాలి. ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చు" అని అన్నారు. ఎస్పీ డి. జానకి, మాట్లాడుతూ.. "ఈ బైక్ ర్యాలీ యువతకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం, రోడ్ భద్రత యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం లక్ష్యంగా నిర్వహించినట్లు తెలిపారు. . ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అనివార్యం అన్నారు. ప్రమాదాలను నివారించేందుకు, బాధ్యతాయుతమైన రైడింగ్ అలవర్చుకోవాలని, సురక్షిత ప్రయాణం మన కుటుంబానికి, సమాజానికి మేలు కలిగించే అంశం అన్నారు. అందరూ సురక్షితంగా, నియమాలను పాటిస్తూ ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్పీ రాములు, ట్రాన్స్పోర్ట్ జాయింట్ కమిషనర్ ఎం.కిషన్, ట్రాఫిక్ డీ.ఎస్.పీ సుదర్శన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఉమెన్ పి.ఎస్ ఇన్స్పెక్టర్, శ్రీనివాసులు, ఎం.వీ.ఐ/డి.టి.ఒ, రఘు కుమార్, ఆర్.ఐ లు కృష్ణయ్య రవి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇప్పటూర్‌లో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ - నవాబ్ పేట

మండలంలోని ఇప్పటూర్ గ్రామ సమీపంలోని సోలార్ కంపెనీ యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం సేమ్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఇప్పటూరు గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జనరల్ మెడిసిన్ డాక్టర్ లతోపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటూరు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన చౌటపల్లి గోపోన్పల్లి మల్లారెడ్డిపల్లి చెన్నారెడ్డిపల్లి కారూరు లోకిరేవు కూచూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని సూచించారు. పై గ్రామా లలో నాలుగు రోజులపాటు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు .ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని పలు రోగాలతో బాధపడుతున్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సోలార్ యాజమాన్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో జయరాం నాయక్ హాజరై ప్రారం భించి మాట్లాడుతూ సోలార్ సేంప్స్ కార్పోరేషన్ సంస్థ ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలోఏపీఓ జ్యోతి పంచాయతీ కార్యదర్శి కల్పన గ్రామ నాయకులు అబ్దుల్లా , సురేష్ , రవి , కిరణ్ , మాదవులు , అంగన్వాడీ టీచర్లు , ఆశా కార్యకర్తలు , కారోబార్ తదితరులు పాల్గొన్నారు.

సంపద సృష్టికి .. కార్మిక శక్తే మూలం

- ప్రభుత్వ మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.రమేష్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కార్మికులు శ్రామికులు కష్టజీవులు లేకపోతే ఉత్పత్తి ఆగిపోతుందని కార్మిక శక్తే దేశ సంపద సృష్టికి మూల కారణమని ప్రభుత్వ మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.రమేష్ అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) వాల్ క్యాలెండర్స్‌ను మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.రమేష్ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య రంగంలో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులే కార్మిక వర్గంలో అతి ముఖ్యమైన రంగం అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ ఇతర కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సంక్షేమానికి పెద్ద ఎత్తున కృషి చేస్తుందని అన్నారు. కనుక కార్మికులు బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎక్కడైనా ఏదైనా సమస్య ఎదురైన మా దృష్టికి తీసుకొస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల బ్రాంచ్ యూని యన్ నాయకులు కార్మికులు సాయి ప్రకాష్, శ్రీనివాస్, రవి కుమార్, శ్రీనివాస్, చిట్టమ్మ,అంజమ్మ, మంజుల,ఉషారాణి, నరసమ్మ సావిత్రమ్మ యాదమ్మ లక్ష్మీమన్నెమ్మ మాధవి, బాలమణి, సుజాత, భూదేవి, సువర్ణ పాల్గొన్నారు.

2న పాలమూరులో వాణి శతకం ఆవిష్కరణ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ మహిళా సాహిత్య, సాంస్కృతిక సంస్థ ఐదో వార్షికోత్సవం సందర్భంగా వచ్చేనెల 2వ తేదీన జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్, గైడ్స్. భవన్ లో ఉదయం 9 గంటలకు సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ రచించిన 'వాణి శతకం' ఆవిష్కరణ కార్యక్రమం, కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రావూరి వనజ, జి.శాంతారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు'ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, విశిష్ట అతిథిగా ఆచార్య మసన చెన్నప్ప, గౌరవ అతిథులుగా జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, విశ్రాంత జిల్లా విద్యా శాఖాధికారి విజయ కుమార్, ప్రముఖ పద్యకవులు పొద్దుటూరి ఎల్లారెడ్డి, నలవోలు నరసింహారెడ్డి పాల్గొంటారని, పుస్తక సమీక్షకులుగా ప్రముఖ కవయిత్రి చుక్కాయపల్లి శ్రీదేవి హాజరవుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కవులు, సాహితీవేత్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

లక్ష్మారెడ్డి జన్మదినాన్ని ఘనంగా జరుపుకుందాం

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు , డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ - నవాబ్ పేట

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ,మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలని టీఆరెస్ మండలాధ్యక్షుడు మాడెమోని నర్సింహులు, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో వారు హాజరై మాట్లాడారు. అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తల ఐక్యత సమన్వయంతో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగంగా అధికారులను నిలదీస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విధంగా కలిసికట్టుగా ఊరురా బీఆర్ఎస్ కార్యకర్తలకు పని విధానంపై సంతృప్తి చెందారు .వచ్చే స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీదే హవా కొనసాగాలని ఐక్యతతో పనిచేసి సర్పంచ్లు ఎంపీటీసీలను గెలిపించుకొని మండలంలో బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు. మండల స్థాయి అధికారుల పని విధానంపై బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి అన్యాయం జరిగినా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు బీఆర్ఎస్ కార్యకర్తల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించిన మండల నాయకుల ఆధ్వర్యంలో నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నామని, కార్యకర్తలు అలా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. మాజీ మంత్రి ,బీఆర్ఎస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో భారీ ఎత్తున రక్తదానానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య , మాజీ జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి , జడ్చర్ల నియోజకవర్గం నాయకులు రఘుపతి రెడ్డి, పిట్టల మురళి, నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ అనంతయ్య, శ్రీనివాస్ ప్రతాప్ గోపాల్ గౌడ్, గండు చెన్నయ్య యాదయ్య యాదవ్ , కావలి సత్యం , పాశం కృష్ణయ్య , అబ్దుల్లా తాహెర్ , చందర్ నాయక్ , మెండె అంజయ్య , లక్ష్మయ్య , బోర్గుండి శ్రీనివాస్, అబ్దుల్ అలీ, సంజీవరెడ్డి , మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

ఆచరణాత్మక విధానంతోనే విజ్ఞానంపై పట్టు

- కలెక్టర్ ఆదర్శ్ సురభి
- 116 సైన్స్ ఫెయిర్ కిట్ల పంపిణీ



నవతెలంగాణ-వనపర్తి

విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రాన్ని ఆచరణాత్మక విధానం ద్వారా బోధిస్తే సులువుగా పట్టు సాధిస్తారని, బాగా గుర్తు ఉండిపోతుందని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రత్యేక నిధులతో కొనుగోలు చేసిన 116 సైన్స్ ఫెయిర్ కిట్లను ప్రభుత్వ పాఠశాలలకు అందజేశారు. ఇండియా లిట్రసి ప్రోగ్రాం వారు రూపొందించిన సైన్స్ ఫెయిర్ కిట్లను ఇప్పటి వరకు రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారు 83 ప్రభుత్వ పాఠశాలలకు 244 యూనిట్లు అందించి ఉండగా మిగిలిన పాఠశాలలకు రూ. 6.57 లక్షల వ్యయంతో కలెక్టర్ ప్రత్యేక నిధుల ప్రత్యేక నిధుల నుంచి కొనుగోలు చేసి పంపిణీ చేశారు. సైన్స్ ఫెయిర్ కోట్లను ఏవిధంగా ఉపయోగించుకోవాలో తెలిపేందుకు ఇండియా లిట్రసి ప్రోగ్రాం వారు సైన్స్ టీచర్లకు ఒకరోజు శిక్షణ సైతం నిర్వహించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రోడ్డు భద్రతపై నిర్వహించిన డ్రాయింగ్, క్విజ్ పోటీల లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైతం ప్రశంసా పత్రాలు అంద జేశారు. అనంతరం కలెక్టర్ సైన్స్ కిట్ల ద్వారా విద్యార్థులు చేసిన ప్రయోగాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'గళాన్ని వినిపించే విప్లవ నేత జాన్‌వెస్లీ'

నవతెలంగాణ-మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పక్షాన గళాన్ని వినిపించే విప్లవ నేత జాన్ వెస్లీ అని మండల సీపీఐఎం కార్యదర్శి వెంకట్ రాములు అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా జాన్‌వెస్లీ ఎంపిక కావడం పట్ల మండల నాయకులతో కలిసి అంబేద్కర్ చౌరస్తాలో భాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి రెడ్ సెల్యూట్ చేసి మాట్లాడారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన మహాసభల్లో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అమరచింత పట్టణ నివాసి అయిన దళిత నేత జాన్‌వెస్లీని నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. ఆయన నాయకత్వంలో ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో అజ్జకోలు గ్రామ కార్యదర్శి మనివర్ధన్, నాయకులు కోటకొండ చెన్నయ్య, వెంకటేష్, చీర్ల ప్రసాద్, చిరంజీవి, మాసన్న, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

పుట్ట ఆంజనేయులును కలిసిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-వీపనగండ్ల

సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా బుధవారం వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు రామచంద్రయ్య గౌడ్, గోవర్ధనగిరి గ్రామాలకు చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పడిగన్న, వనపర్తి సీపీఐ(ఎం) కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్, షాజహాన్, బాలపీర్ తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి పరామర్శ

నవతెలంగాణ-పెబ్బేరు

అధైర్య పడొద్దు అండగా ఉంటామని మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం పెబ్బేరు మండలంలోని సుగూర్ గ్రామంలో పార్టీకి సంబంధించిన బీఆర్ఎస్ కార్యకర్తలు బోయ బీసన్న, జూదం రాజు అనారోగ్యంతో రైతు అప్పుల బాధతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఆ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి, ఆర్థిక సహాయం చేశారు. పెబ్బేరు పట్టణానికి చెందిన బుచ్చయ్య శెట్టి ఈ మధ్య కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని వెళ్లి పలకరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వనం రాములు, వైస్ చైర్మన్ కర్రె స్వామి, బీఆర్ఎస్ నాయకులు పెద్దింటి వెంకటేష్, జగన్నాథం నాయుడు, సాయి, ఎల్లారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, జూదం వెంకటేష్, గోవిందు నాయుడు, మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

నవతెలంగాణ-పానగల్

మండల పరిధిలోని కొత్తపేట, దొండాయిపల్లి, రాయినపల్లి, మందాపూర్, బుసిరెడ్డిపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజా సంఘాలు, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలీల సహకారదర్శి ఉమా, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము, రైతు సంఘం మండల నాయకులు వనపర్తి ఆర్టీసీ ఏడీసీ వెంకటేశ్వర్లకు వినతిపత్రాన్ని అందజేశారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచ్ నిరసన

పానగల్ : మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి తండా, గ్రామం మాజీ సర్పంచ్ శాంతమ్మ పెండింగ్ బిల్లులు చెల్లించాలని పంచాయతీ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో రెండు సంవత్సరాల క్రితం రూ.12 లక్షలు వెచ్చించి పనులు చేపట్టడం జరిగిందని, అధికారులు ఎంబీ రికార్డ్ చేశారని, నేటికీ చేసిన డబ్బులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు రాకపోవడంతో అప్పులపాలైన నాకు ఆత్మహత్యనే శరణ్య మని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా చేసిన పనులకు సంబం ధించిన పెండింగ్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

దెబ్బలకు తాళలేక వివాహిత మృతి

నవతెలంగాణ-మదనాపురం

మండలంలోని దుప్పల్లి గ్రామ తండాకు చెందిన కెతావత్ శాంతమ్మ(30) అనే మహిళ దెబ్బలకు తాళలేక మృతి చెందినట్లు భర్త రమేష్ నాయక్ తెలిపారు. భర్త రమేష్ నాయక్ ఇచ్చిన వివరాల ప్రకారం.. దుప్పల్లి గ్రామానికి చెందిన కేతావత్ శాంతమ్మ అప్పంపల్లి గ్రామానికి చెందిన కొత్త కాపు రాఘవరెడ్డి లేబర్ గుంపులో పని చేయడానికి కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు వెళ్ళిందన్నారు. పని విషయంలో గుంపులో ఉన్న లక్ష్మణ్ అనే వ్యక్తి శాంతమ్మ కడుపుపై, కాళ్లపై, వీపులపైన కర్రతో కొట్టి ఇబ్బందులకు గురి చేసినట్లు వెల్లడించారు. మేస్త్రీ రాఘవరెడ్డి భార్య ముందు, సూపర్వైజర్ మహేష్ ముందు లక్ష్మణ్ కొట్టినట్లు వివరించాడు. దెబ్బలకు తాళలేని శాంతమ్మను సూపర్వైజర్ మహేష్ ఆస్పత్రిలో చికిత్స చేయించి శాంతమ్మను మంగళవారం సొంత ఊరు దుప్పల్లికి పంపినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ఇంటికి చేరుకున్న తమ పెద్ద భార్య శాంతమ్మ పని దగ్గర జరిగిన సంఘటన గురించి కూతురుకు చెప్పిందన్నారు. బుధవారం ఉదయం పొలం దగ్గరికి వెళ్ళొస్తా ఆస్పత్రికి పోదామని చెప్పి వెళ్లిన రమేష్ నాయక్‌కు ఉదయం 8గంటల సమయాన శాంతమ్మ చనిపోయిందని ఫోన్ వచ్చిందన్నారు. వెంటనే వచ్చిన భర్త రమేష్ నాయక్ స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి పిర్యాదు చేసినట్లు వెల్లడించారు. తన పెద్ద భార్య చావుకు కారణమైన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు. మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం కోసం తరలించినట్లు సూచించారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-వీపనగండ్ల

చిన్నంబాయి మండల పరిధిలోని లక్ష్మిపల్లి స్టేజ్ దగ్గర అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను చిన్నబ్బాయి మండల ఎస్సై జగన్మోహన్ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహనాలను తనిఖీ చేస్తున్న సందర్భంగా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇసుక తరలిస్తున్న కొండూరు గ్రామానికి చెందిన గోపాల్, మహేష్, రాములు, బుడ్డయ్యలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టరీ చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు అవసరం : ఎస్సై

పెబ్బేరు : గ్రామీణ ప్రాంతాలలో దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు అవసరమని పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బునాదిపురం గ్రామంలో పోలీసు చట్టాలపై, నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించి సీసీ కెమెరాల ఏర్పాటు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఏదైనా సంఘటన జరిగితే నేరస్తులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు దోహదపడుతాయన్నారు. గ్రామస్తులు ఐక్యతతో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పోలీస్ ఆఫీసర్ విజయ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు వనం మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీ సెక్రెటరీకి సన్మానం

పెబ్బేరు : మండల పరిధిలోని కంచిరావుపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ సేవ మల్లయ్య ఉత్తమ పంచాయతీ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామ ఆదర్శ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో మరింత కృషి చేయాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సు ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



నవతెలంగాణ-పెబ్బేరు

రైతు శ్రేయస్సు ప్రభుత్వమే రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి అన్నారు. పెబ్బేరు పురపాలక కేంద్రంలో కేంద్రంలో చౌడేశ్వరి దేవి అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్ రాష్ట్ర అఖిల భారత ఒంగోలు జాతి పశుబల ప్రదర్శన బండలాగుడ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తుందన్నారు. కాసేపు బండలాగుడ పోటీలను వీక్షించారు. ఈ ప్రాంత రైతులతో పాటు అనేక ప్రాంత రైతులు ఈ బండలాగుట పోటీలను వీక్షించడానికి వీచేసిన రైతులకు చౌడేశ్వరి అమ్మవారి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రే స్వామి, కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కృష్ణయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ జి.బుచారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, రాజేంద్రప్రసాద్, సహదేవుడు, కృపాకర్ రెడ్డి, మన్నెం, రైతు సంఘం నాయకులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

'జమిలి' ప్రతిపాదనను విరమించుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్ట ఆంజనేయులు
- రాబోయేది ప్రజా పోరాటాల కాలమే..
- రాష్ట్ర కమిటీ తీర్మానాలు అమలు చేస్తాం



నవతెలంగాణ-వనపర్తి

కేంద్రం తీసుకొచ్చిన ఎమ్మెల్యే ఎన్నికల ప్రతిపాదనను వెంటనే విరమింప చేసుకోవాలని, జమిలీ పద్ధతి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.బాల్ రెడ్డి అధ్యక్షతన బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట ఆంజనేయులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.జబ్బార్ పాల్గొని ప్రసంగించారు. సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నాల్గగవ మహాసభలు జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో విజయవంతంగా జరిగాయని తెలిపారు. ఈ మహాసభలలో 50 ప్రజా సమస్యలపై తీర్మానాలు చేశామని, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించామని తెలిపారు. జమిలి ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, కేంద్రం ప్రతిపాదన విరమించుకోవాలని, రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు ఇవ్వాలని తీర్మానించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. కోటి మంది ఉన్న స్కీం వర్కర్లను అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లను, ఆశా వర్కర్లను, మధ్యాహ్న భోజన కార్మికులను, ఐకేపీ వీవోఏ, మెప్మా ఆర్పీలను ఉపాధి హామీ సిబ్బందిని తదితర స్కీముల్లో పనిచేస్తున్న వాళ్ళందరినీ కార్మికులకు గుర్తించాలని, స్కీముల ప్రైవేటుకరణ ఆపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, టైం స్కేలు తదితర ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.చిన్నా మధ్యతరహా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఉపాధి సమస్యలు, నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన ప్రయాణ అవసరాల మేరకు బస్సులు పెంచాలన్నారు. విద్యుత్ బస్సులు ఆర్టీసీనే నడిపించాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు ఆధార్ బేస్డ్ పేమెంటు విధానం రద్దు చేయాలన్నారు. 200 రోజులకు పని పెంచాలన్నారు. వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం చేయాలన్నారు. విలేకరులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. కుల వివక్షను నిర్మూలించాలన్నారు. దళితులపై, మహిళలపై, మైనార్టీలపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. మొత్తం 50 తీర్మానాలు ఈ మహాసభల్లో ఏకగ్రీవంగా ఆమోదించారన్నారు.వీటి అమలు కోసం రాబోయే కాలంలో బలమైన ఉద్యమాలు, సమరశీల పోరాటాలు నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మహాసభ తీర్మానించిందన్నారు. జనవరి 28న సీపసిపిఎం నూతన తెలంగాణ రాష్ట్ర కమిటీని 60 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నదన్నారు. సమావేశంలో ఏం.రాజు, ఏ.లక్ష్మి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు, ఎం.పరమేశ్వర చారి, నాయకులు నందిమల్ల రాములు, రాబర్ట్, బిసన్న, జి.మహేష్, ఉమా, సాయిలీల పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా వాసికి రాష్ట్ర కార్యదర్శి పగ్గాలు..



మొట్టమొదటిసారిగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కు చెందిన, నేటి వనపర్తి జిల్లా అమరచింత వాసి జాన్ వెస్లీ దళిత సామాజిక తరగతికి చెందిన నాయకుడిని ఏకగ్రీవంగా నూతన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహాసభ ఎన్నుకున్నదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనే యులు, సీనియర్ నాయకులు ఎండి.జబ్బార్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ఇది ఒక చారిత్రాత్మకమైన నిర్ణయమన్నారు. జాన్‌వెస్లీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావడం రాబోయే కాలంలో సామాజిక పోరాటాలు, వర్గ పోరాటాలు పెర వేసుకొని బలోపేతమైన ఉద్యమాన్ని నిర్మించేందుకు కృషి చేస్తారని అన్నారు.

రాష్ట్ర కమిటీ సభ్యులుగా పుట్ట ఎన్నిక..



వనపర్తి జిల్లాకు చెందిన సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీకి నూతనంగా ఎన్నికైనట్లు తెలిపారు. వనపర్తి జిల్లా ఏర్పడ్డాక సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా 2024 చివరి వరకు ఉన్నారు. 2024 నవంబర్ నెలలో జరిగిన సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా మూడవ మహాసభల్లో సీపీఐ(ఎం) నూతన జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనవరి 25 నుంచి 28 వరకు జరిగిన రాష్ట్ర మహాసభల్లో సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాబోయే కాలంలో సీపీఐ(ఎం)ని 15 మండలాలకు విస్తరించాలని కృషి చేస్తామని, సహచరులు, జిల్లా కమిటీ సభ్యులు అందరం ఐక్యంగా సమిష్టి నిర్ణయం వ్యక్తిగత బాధ్యతతో సమస్యల పరిష్కారం కోసం, ఉద్యమాలు నిర్మిస్తామని ఆయన తెలిపారు.

వ్యవసాయేతర భూములను ఫ్రీజ్ చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-వనపర్తి

రైతు భరోసా సర్వే సందర్భంగా జిల్లాలో గుర్తించిన వ్యవసాయేతర భూమిని ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసి ఫ్రీజ్ చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి తహశీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులతో వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జామచేసే ప్రక్రియ ప్రారంభమైందని, అర్హులైన ప్రతి రైతుకూ రైతు భరోసా అందేవిధంగా చూడాలన్నారు. రైతు భూమిలోని కొంత భాగం వ్యవసాయం చేస్తూ మరికొంత భాగం వ్యవసాయేతర భూమిగా మార్చిన వాటిని విడదీసి వ్యవసాయ యోగ్యం ఉన్న భూమికి రైతు భరోసా పడాల్సి ఉంటుందన్నారు. దీనికొరకు ఎంత భూమి వ్యవసాయేతర భూమి ఉందో దానిని మాత్రమే ఆన్‌లైన్‌లో ఫ్రీజ్ చేయాల్సి ఉంటుందని వివరించారు. తహశీల్దార్లు, వ్యవసాయ అధికారులు కూర్చొని సమన్వయంతో ఫ్రీజింగ్ ప్రక్రియ సాయంత్రం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా రేషన్ కార్డుల విషయంలో ఏదైతే కొత్త దరఖాస్తులు, ఫిర్యాదులు వచ్చాయో వాటిని క్షుణ్ణంగా పరిశీలించి రేషన్ కార్డుకు అర్హులైన జాబితాను సిద్ధం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, తహసిల్దార్ మదన్ మోహన్, అందరూ తహశీల్దార్లు, మండల వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు వాహనాల కాగితాలు కలిగి ఉండాలి : డీఎస్పీ



నవతెలంగాణ-ఆత్మకూరు

ప్రతి ఒక్కరు వాహనాలు కాగితాలు కలిగి ఉండాలని వనపర్తి డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర రావు తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో బుధవారం బీసీ కాలనీ నందు కాటన్ షర్ప్ నిర్వహిం చి వార్డు ప్రజలకు అవగాహన కార్యక్రమంలో డీఎస్పీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ యొక్క వాహన పత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రత నియ మాలు పాటించాలన్నారు. మైనర్లకు పిల్లలకు బైకులు ఇవ్వవద్దని సూచించారు. వీధిలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు లేదా అసాంఘిక చర్యల పాల్పడుతున్నటువంటి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇటీవల సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీలు బ్యాంకు వివరాలు అడిగితే చెప్పవద్దని సూచించారు. ప్రజలు అందరూ శాంతియుత జీవనం కొనసాగిం చేందుకు అవగాహన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్, అమరచింత ఎస్ఐ సురేష్, మదన పురం ఎస్సై, వివిధ స్టేషన్ల ఏఎస్ఐలు, కానిస్టేబుల్‌లు, హోంగార్డులు పాల్గొన్నారు.

అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని వైద్యాధికారికి వినతి



నవతెలంగాణ-వీపనగండ్ల

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ వీపనగండ్ల సీపీఐ(ఎం) గ్రామ కమిటీ నాయకులు మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యులు సిహెచ్.వెంకటయ్య, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిలు ఆశన్న, ఈశ్వర్ మాట్లాడుతూ ఆస్పత్రిలో అంబులెన్స్ సౌకర్యం లేక వైద్యం సరిగా అందక రోగులు ఇబ్బందులకు గురై చనిపోతున్నారన్నారు. మండల కేంద్రానికి మంజూరైన అంబులెన్స్‌ను కొన్ని నెలల కిందట ఇతర ప్రాంతాలకు తరలించారని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో గ్రామీణ ప్రాంతంలో ఉండే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందక అత్యవసర సమయాల్లో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి వైద్యం కోసం ఇతర ప్రాంతానికి తరలి వెళ్లడం జరుగుతున్నాదన్నారు. దీంతో రోగులకు వేల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. అనేకసార్లు ప్రజాప్రతినిధులకు, మండలస్థాయి అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని జిల్లా అధికారులు స్పందించి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర గౌడ్ నవీన్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కిక్ బాక్సింగ్‌కు ఎంపికైన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-వనపర్తి రూరల్

కిక్ బాక్సింగ్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను జిల్లా మీడియా ఇన్చార్జి పెద్ది రాజు చిట్యాల గ్రామంలో ఘనంగా సన్మానించారు. జనవరి 26, 27 తేదీలలో హైదరాబాద్, ఉప్పల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో గ్లోజు రియో కరాటే, కిక్ బాక్సింగ్ అకాడమీలో చిట్యాల విద్యార్థులు అండర్-10, 11, 12 విభాగంలో పోతుల భవ్య శ్రీ బంగారు పతకం, బర్కం శ్రావ్య శ్రీ కాశ్య పథకం, అండర్-13, 14 విభాగంలో సింగారపు ఝాన్సీ బంగారు పతకం, పోతుల సిద్ధార్థ కాశ్య పథకం సాధించారని, ఫిబ్రవరిలో ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక వ్యక్తిత్వ వికాసానికి ఎదుగుదలకు కరాటే కిక్ బాక్సింగ్‌లు ఆత్మరక్షణ విద్యలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రధాని మోడీ విద్యార్థుల ప్రతిభ పాటవాలను ప్రోత్సహించేందుకు ప్రారంభించిన ఫిట్ ఇండియా కేలో ఇండియా స్ఫూర్తితో గ్లూజురియో కరాటే కిక్ బాక్సింగ్ అకాడమీ తరఫున మాస్టర్ వరుణ్ చిట్యాల గ్రామం నుంచి బాలబాలికలకు కిక్ బాక్సింగ్ నేర్పించిన రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలలో విద్యార్థులకు విజయ్ తెలుగు నిలిపి, వారి యొక్క తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలు పెంచుతున్నారని దీనిని ఇదేవిధంగా కొనసాగించి ఉన్నత విద్యుత్‌తో పాటు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు.

గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి

వనపర్తి రూరల్ : గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరి కాళ్ళు మొక్కుతేవచ్చే అవార్డులు మాకొద్దని తెలంగాణ సమాజానికే గద్దర్ ఒక పెద్ద అవార్డు అన్నారు. ఆయనకు అవార్డు రాకుండా బీజేపీ కుట్రలు చేసిందన్నారు. దీనిని ప్రశ్నించే నాధుడే కరువయ్యారని తెలంగాణలో కవులు కళాకారులు ఎక్కడ పోయారని ఆయన ప్రశ్నించారు. కమ్యూనిస్టులు మౌనంగా ఉండటానికి కారణం ఏంటని ఆయన ప్రశ్నించారు. కమ్యూనిస్టులను నామరూపాలు లేకుండా చేయాలని బీజేపీ ప్రయత్నం చేస్తుందని, ఈ దేశంలో రాజ్యాంగ వ్యతిరేకులు పరిపాలన చేస్తున్నారని అట్టడుగు వర్గాలపై కులం, మతం పేరుతో దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్దర్ లేనిదే తెలంగాణ రాష్ట్రం లేదని బీజేపీకి మద్దతు తెలిపే వారికి మాత్రమే పద్మ అవార్డులు ఇస్తా అనడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి మద్దిలేటి, జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు భోజరాజు, కర్నే త్యాగయ్య, అంబటి రవి, రమేష్, యాదగిరి, నాగరాజు, మలిపెద్ది వెంకటేష్, మల్లిపెద్ది చంద్రశేఖర్, రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

గద్దర్‌పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండించండి



నవతెలంగాణ-ఆత్మకూరు

: ఆత్మకూరు పట్టణంలో అతిథి గృహంలో సీపీఐ, సీపీఐ(ఎం), బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, ఎమ్మార్పీఎస్, వాల్మీకి సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి సంఘం జిల్లా అధ్యక్షులు నరసింహ శెట్టి మాట్లాడుతూ గద్దర్ కు అవార్డు ఇవ్వరాదని తను అర్హుడు కాదని గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ మాటలు వెనక్కి తీసుకోవాలని, అలా మాట్లాడినందుకు బండి సంజయ్ ని మంత్రి పదవి నుంచి డిస్మిస్ చేయాలని, బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, సీపీఐ(ఎం) నాయకులు రాజు, సీపీఐ నాయకులు రాబర్ట్, మోష, ప్రసాదు, రామకృష్ణ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
గురువారం | జనవరి 30, 2025 | www.navatelangana.com

అభయుడి సన్నిధిలో కల్వకుర్తి జడ్జిలు..



నవతెలంగాణ - ఊరుకొండ
మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కల్వకుర్తి జడ్జి కావ్య, అసిస్టెంట్ సెషన్ జడ్జి శ్రీదేవిలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన కల్వకుర్తి కోర్టు జడ్జిలను ఆలయ అర్చకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వర్ధం పర్వతాలు ఎన్నికపై హర్షం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి
సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభలలో నూతనంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులుగా వర్ధం పర్వతాలును ఎన్నుకున్నందుకు పెద్దకొత్తపల్లి మండల సీపీఐ(ఎం) కార్యదర్శి ఎం.దశరథం, మండల కన్వీనర్ ఇంద్రకంటి బాలస్వామి, పార్టీ నాయకులు, సీఐటీయూ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

సర్వే పారితోషికం చెల్లించాలని ఎంపీడీఓకు వినతి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి
ఉపాధ్యాయులకు సర్వే పారితోషికం వెంటనే చెల్లించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేంద్రకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) జిల్లా కార్యదర్శి నాగపురి విష్ణు ఆధ్వర్యంలో మండల యూటీఎఫ్ నాయకులు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. గత డిసెంబర్‌లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా ఉపాధ్యాయులు పాల్గొని సర్వేను విజయవంతం చేశారని, అలాగే ఆన్‌లైన్ డేటా ఎంట్రీ కూడా పూర్తి చేశారన్నారు. అట్టి సర్వేకి సంబంధించిన పారితోషికం ఇంతవరకు ఉపాధ్యాయులకు అందలేదన్నారు. ఆ పారితోషికాన్ని వెంటనే అందజేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) పెద్దకొత్తపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి.గౌస్ పాషా, డి.మల్లయ్య, మండల నాయకులు సుదర్శన్ పాల్గొన్నారు.

అభయుడి బ్రహ్మోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



నవతెలంగాణ - ఊరుకొండ
గత శనివారం నుంచి వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం మండలంలో ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది, అర్చకులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి



నవతెలంగాణ - తిమ్మాజిపేట
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తమ తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విండో డైరెక్టర్ శ్రీరాములు విద్యార్థులకు సూచించారు. మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్ నేరాలపల్లి శ్రీనివాస్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్వంత ఖర్చుతో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విండో డైరెక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులు దాతలను సహకారాన్ని ఉపయోగించుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, అలాగే నైతిక విలువలు అలవార్చుకోవాలని సూచించారు. అనంతరం దాత శ్రీనివాసులకు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రేమలత, ఉపాధ్యాయులు వెంకటాచారి, ఉపాధ్యాయ బృందం, గ్రామ యువకులు కృష్ణయ్య, రాజీగాని రాజశేఖర్, శివలింగం, శేఖర్, రమేష్, శివ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-బిజినేపల్లి
మండలంలో వడ్డేమాన్ సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామ ప్రజలకు, రైతులకు గురువారం ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు ఉన్నందున విద్యుత్ నిలిపి వేయబడుచున్నది. ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని గాంధీనగర్, కసరి గడ్డ, వడ్డేమాన్ గ్రామాల అందరూ సహకరించగలరని విద్యుత్ శాఖ ఏఈ రాకేష్ రెడ్డి తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో.. ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష

నవతెలంగాణ-కల్వకుర్తి
డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి స్థానిక న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పటన్ వాడికి చెందిన మహమ్మద్ మిరాజ్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడినట్లు ఆయన తెలిపారు. అతనిని బుధవారం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి అతనికి రెండు రోజుల జైలు శిక్షతోపాటు రూ.100 జరిమానా విధించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రెయిన్ బో కాంపిటీషన్స్‌లో విద్యార్థుల సత్తా చాటాలి

నవతెలంగాణ-వంగూరు
మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో గురువారం రెయిన్ బో కాంపిటీషన్ విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ మురళీమోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కాంపిటీషన్‌లో మూడవ తరగతి నుంచి 8వ తరగతి వరకు గల విద్యార్థులు ఆసక్తి ఉన్నవారు పాల్గొని తమ సత్తాచాటాలని సూచించారు. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి డీఈఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు.

సృజనాత్మకతను పెంపొందేలా బోధన సాగాలి

- ఎంఈవో రఘునాథ్ శర్మ



నవతెలంగాణ-బిజినేపల్లి
విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేలా విద్యా బోధన సాగించాలని ఎంఈవో రఘునాథ్ శర్మ ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని లట్టుపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రికార్డులను పరిశీలించారు. ఆయా తరగతుల విద్యార్థుల సాధన సామార్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల ప్రజ్ఞ స్థాయిని బట్టి విద్యా బోధన చేపట్టి మెరుగైన విద్యార్థులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య, ఉపాధ్యాయులు సునీత తదితరులు ఉన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వద్దు..
బాధ్యతాయుతంగా పని చేయాలి

- మున్సిపల్ కమిషనర్ షేక్ అహ్మద్





నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్
మున్సిపల్ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేసి పట్టణ ప్రజలకు సేవలు అందించాలని మున్సిపల్ కమిషనర్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్, చిత్త సేకరణ సిబ్బందితో పాటు కార్యాలయ సిబ్బందితో ఆయన బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని సూచించారు. ప్రతి వార్డులో చెత్త సేకరించాలని ఆయన సిబ్బందికి సూచించారు. సిబ్బంది డోర్ టు డోర్ తిరిగి ఇంటి పన్నులు వసూలు చేయాలని కోరారు. ఫిబ్రవరి నెలలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే ఉన్నందున ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి రాష్ట్రంలోనే కల్వకుర్తి మున్సిపాలిటీకి మొదటి ర్యాంకు తీసుకురావాలని ఆయన కోరారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి సమస్య పరిష్కరిస్తామని ఆయన చెప్పారు.

- మైనార్టీ బాలికల కళాశాల తనిఖీ చేసిన కమిషనర్..

మున్సిపాలిటీలోని మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలను కమిషనర్ షేక్ అహ్మద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల తరగతి గదులను పరిశీలించిన ఆయన వంటగదిని పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కళాశాల విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కళాశాలలో ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తేవాలని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని కమిషనర్ చెప్పారు.

జతీయస్థాయిలో విద్యార్థి ప్రతిభ





నవతెలంగాణ - బల్మూరు
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జి.గగన్ చంద్ర అనే విద్యార్థి సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌లో జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచాడు. దక్షిణ భారతదేశ స్థాయిలో పుదుచ్చేరిలో జరిగిన సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌లో తయారు చేసిన త్రీ ఇన్ వన్ హైబ్రిడ్ బైస్కిల్‌కు ట్రాన్స్‌పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో మూడవ బహుమతి పొంది జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి తెలిపారు.
కరెంటు చార్జింగ్‌తో, సోలార్ ప్యానల్ విధానంతో, పెట్రోల్‌తో నడవడం ఈ సైకిల్ యొక్క ప్రత్యేకత. పుదు చ్చేరిలో 3వ బహుమతి గెలుపొందిన సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సన్మానించారు.
అంతకుముందు సైకిల్‌తో పాఠశాల విద్యార్థులు ఊరేగింపుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎండి.రజాక్, శ్రీధర్ రావు, అనురాధ, ఆమ్గోత్ శ్రీను, సీతారాం, రమేష్, లక్ష్మణ్, శ్రీనివాసులు, హర్యానాయక్, పెంట్యా నాయక్, సుదర్శన్, మోతిబాయి, నిర్మల, నానకమ్మ, కమలా బాయి, గోపాల్, ఎస్సై రమాదేవి, యూనియన్ బ్యాంక్ మేనేజరు పవన్ కుమార్, ఉమామహేశ్వర్ గ్రామస్తులు యువకులు అభినందించారు.

మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన ప్రభుత్వం

- మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-బిజినేపల్లి
మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని, ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ప్రజలకిచ్చిన హామీలన్ని అమలు చేయాల్సిందేనని, మాయ మాటలు చెప్పి తప్పించుకోవాలనుకుంటే ప్రజలతో కలిసి ఎక్కడిక్కడ నిలదీస్తామని బీఆర్ఎస్ నాయకుడు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికార కాంక్షతో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తైన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. రైతు భరోసా ఎకరాకు రూ.15వేలు, మహిళలకు రూ.2500, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు, పెంచిన ఫించన్లు, తులం బంగారం వంటి ప్రధాన హామీల ఊసే ఎత్తడం లేదని ఎద్దేవా చేశారు. కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పూర్తి చేసిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసి తామే చేశామని సంకలు గుద్దుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఏఒక్క పని సక్రమంగా సాగకపోవడంతో అన్ని వర్గాల ప్రజలు నిరాశ, నిస్పృహలతో ఆవేదన చెందుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు ప్రజలతో కలిసి కాంగ్రెస్ నాయకులను ఎక్కడిక్కడ అడ్డుకొని నిలదీస్తామని హెచ్చరించారు. తప్పుడు కేసులు పెట్టి భయ బ్రాంతులకు గురిచేస్తే భయపడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతుబంధు అధ్యక్షుడు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు చీర్ణం బాలస్వామి, మాజీ సర్పంచులు అల్లోజీ, వంశీ నాయక్, లింబ్యానాయక్, సురభి శేఖర్ రావు, రాజేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, ఐల రవీందర్ రెడ్డి, ఇగురుబంద శ్రీనివాసులు, జగదీష్ ఉన్నారు.

మంచినీటి కోసం ఖాళీ బిందెలతో ధర్నా



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్
కొల్లాపూర్ పట్టణ మున్సిపాలిటీ కార్యాలయం ముందు బుధవారం పట్టణవాసులు, మహిళలు ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కొల్లాపూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి పలు వార్డులలో మంచినీరు రాక ప్రజలు చేతి పంపుల ద్వారా వచ్చే చాలీచాలని నీటితో కాలం వెళ్లదీస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గతంలో పట్టణవాసులు, మహిళలు మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఇంతవరకు పరిష్కారం చూపలేదన్నారు. కాబట్టి తక్షణమే మున్సిపల్ కమిషనర్ స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించి సురక్షిత మంచినీటిని పట్టణ ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు.

లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు మినీ మహాప్రదర్శనను విజయవంతం చేద్దాం

- దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు కరిగళ్ళ సుదర్శన



నవతెలంగాణ-బిజినేపల్లి
లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు మినీ మహాప్రదర్శనను విజయవంతం చేద్దామని దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు కరిగళ్ళ సుదర్శన పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రానున్న సందర్భంగా మాదిగ, మాదిగ ఉపకులాలు డప్పు సంకన వేసుకొని ప్రతి గడప నుంచి జిల్లా కేంద్రానికి చేరుకొని మందకృష్ణ మాదిగకు సంఘీభావాన్ని తెలపాలని ఆయన కోరారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో లక్ష డబ్బులు.. వెయ్యి గొంతులు మినీ కళా ప్రదర్శనకు మండలంలోని అన్ని గ్రామాల మాదిగలతో పాటు మాదిగ ఉపకులాల సోదరులు ప్రతి ఒక్కరూ డప్పులు చేత పట్టుకొని నాగర్‌కర్నూల్ నడి బొడ్డున దద్దరిల్లె విధంగా ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం మండల అధ్యక్షులు బంగారయ్య, మండల ప్రధాన కార్యదర్శి వట్టెం మహేష్, నాయకులు నరసింహ, వెంకటేష్, మాసన్న, తదితరులున్నారు.

ఉద్యమ నేతకు పద్మశ్రీ అవార్డు హర్షదాయకం

- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజు మాదిగ



ఊరుకొండ : గత 30 సంవత్సరాలుగా వెనకబడిన తన మాదిగ జాతి కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ ప్రధాన భూమికగా.. వర్గీకరణ సాధన కోసం పోరాడుతూ.. సమాజానికి ఎన్నో ఉద్యమాలు చేసి.. సబండ వర్గాల ప్రజా అభిమానాని చొరగొన్న నాయకునిగా మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం హర్షదాయకమని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ధార రాధాకృష్ణ మాదిగలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి కు పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగను మానవతవాదిగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చొరవతో పద్మశ్రీ అవార్డు రావడం.. అట్టడుగు వర్గం నుంచి వచ్చిన నాయకుడిని ఎంచుకోవడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కొమ్ము రాజయ్య, మ్యాకల శ్రీను, జంగయ్య, లక్ష్మారెడ్డి, బంగారయ్య, పరమేష్, మల్లేష్, చిన్నరాజు, విరస్వామి, రవి, గోపాల్, పరుశురాములు, రాము, మహేష్, రాజేష్, జగన్, శ్రీశైలు, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాకు దరఖాస్తులు చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారిని శిరీష



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి
రైతు భరోసాకు దరఖాస్తు చేసుకొని రైతులు ఈనెల 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోనేందుకు అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారిని శిరీష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవడానికి పట్టాదారు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, అలాగే బ్యాంకు అకౌంట్ జిరాక్స్‌లను మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర ఇవ్వాలని ఆమె కోరారు.

ముఖ్యమంత్రి మాటలు నిజమా.. అబద్ధమా..?

- అభయుడి సన్నిధిలో శాంతి కుమార్



నవతెలంగాణ - ఊరుకొండ
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నత పదవిలో ఉంటూ నిమిషానికో మాట మార్చడం సరికాదని.. ముఖ్యమంత్రి హోదాలో మాట్లాడే ప్రతి మాట బాధ్యతగా మాట్లాడాలని.. అసలు ముఖ్యమంత్రి మాట్లాడే మాటలు.. నిజమా..? అబద్ధమా..? అనే సందిగ్ధంలో ప్రజలు ఉన్నారని బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రం సమీపంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు, నర్సంపల్లి మాజీ సర్పంచ్ వాగుల్దాస్ నిరంజన్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాంతికుమార్ మాట్లాడారు. అంతకుముందు నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు గుజ్జుల ప్రతాపరెడ్డి, సామల నాగరాజు, అవినాష్, శ్యాంసుందర్ రెడ్డి, వెంకట్ నర్స్, అరవింద్ గౌడ్, తిరుపతి రెడ్డి, నారాయణ రెడ్డి, తాడెం చిన్న, కొమ్మగోని వెంకటయ్య గౌడ్, ఆనంద్ గౌడ్, అరవింద్ గౌడ్, శేఖర్, లవకుశ, రాఘవేందర్, డాన్ శివ, బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలను ఇవ్వాలని ఈజీఎస్ ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-మదనాపురం
పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను ఇవ్వాలని ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులు తెలిపారు. బుధవారం రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు మదనాపురం మండల పరిషత్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన వారు ఎంపీడీవో ప్రసన్న కుమారికి వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు గత మూడు నెలల నుంచి జీతాలు లేక అవస్థలు పడుతున్నట్లు వెల్లడించారు. ఉపాధి పనులలో కీలక పాత్ర పోషిస్తున్న తమకు జీతాలు రాకపోవడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నట్లు సూచించారు. వారి విన్నపాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను ఇవ్వాలని ఎంపీడీవోను కోరారు. కార్యక్రమంలో ఏపీవో బాల య్య టీఏలు ఆంజనేయులు, భరత్, జ్యోతి కంప్యూటర్ ఆపరేటర్లు ఆంజనే యులు, తిరుపతయ్య, ఈసీ అక్షిత పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
నారాయణపేట
గురువారం | జనవరి 30, 2025 | www.navatelangana.com

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీకి విప్లవాభివందనాలు

• సీపీఐ(ఎం) నారాయణపేట జిల్లా నాయకులు



నవ తెలంగాణ - నారాయణపేట

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐ(ఎం)) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రస్తుత వనపర్తి జిల్లా మక్తల్ నియోజక వర్గ పరిధి లోని అమర చింత నివాసి జాన్ వెస్లీ సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా నారాయణపేట జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్ రాం, అంజిలయ్య గౌడ్ పూల బోకె అందజేసి శుభకాంక్షలు తెలిపారు. నారాయణపేట జిల్లాలో సమగ్ర అభివృద్ధికోసం జరిగే పోరాటంలో రాష్ట్ర పార్టీ మద్దుతుగా ఉండాలన్నారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం వెంటనే ప్రారంభించాలని, మండలాలుగ ప్రకటించెందు అన్ని అర్హతలున్న కోటకొండ, గార్లపహాడ్, కనుకుర్తి గ్రామాలను మండల కేంద్రాలుగా ప్రకటించేందుకు, కృష్ణా వికారాబాద్ రైల్వే లైన్ మంజూరు చేసేందుకు ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొని కోరారు. పేదలు సాగు చేస్తున్న ప్రభుత్వ భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం రూ. 25వేలు ఇవ్వాలని, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మిక, ఉపాధి క్షేత్ర సహాయకుల,మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు జరిగే పోరాటాలకు వెన్నుదన్నుగా ఉండాలని కోరారు.

రోడ్డు భద్రతా నియమాలపై .. అవగాహన కలిగి ఉండాలి : సీఐ శివ శంకర్



నవ తెలంగాణ - నారాయణపేట

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం రోడ్డు భద్రత నియమాలు, మహిళల రక్షణ చట్టాలు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సెల్ ఫోన్ వల్ల ఏర్పడే అనార్థాల గురించి పోలీసు అధికారులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచి చదువుపై శ్రద్ధ కనపరుస్తూ సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు స్కూల్ నుంచి ఇంటికి వచ్చే సమయంలో కొత్త వ్యక్తుల మాటలు నమ్మరాదని, ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే, మిమ్మలని వేధిస్తే వెంటనే పోలీసులకు లేదా టీచర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మీ జీవితాలను మార్చాలంటే ఒక్క చదువు తోనే సాధ్యమవుతుందని,ప్రతి ఒక్కరూ చదువుపై శ్రద్ధ కనబరుస్తూ భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా ఇప్పటి నుంచి చదవాలని సూచించారు.పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులు సెల్ఫోన్‌కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది, దానికి అల వాటు పడి బానిసలు కావద్దు. విద్యార్థి దశ చాలా కీలకం అని కష్టపడే తత్వం చిన్నప్పటి నుంచి అలవాటు చేసుకోవాలని, కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురిచేస్తే, అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాలపై నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుంచి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



నవ తెలంగాణ - ఊట్కూర్

మద్దూరు మండల కేంద్రంలో ఉన్న జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి గణతంత్ర దినోత్సవ సంబరాలలో భాగంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఫోటో పెట్టకుండా అవమానించినందుకు ఉట్కూర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని పోలీస్ స్టేషన్‌లో మక్తల్ సీఐ చంద్రశేఖర్ ,స్థానిక ఎస్సై కృష్ణంరాజు కి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కోక్కు శంకర్, మాజీ అధ్యక్షులు రంగమొల్ల దశరథ్ మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డి కులానికి చెందిన వ్యక్తి కావడం ద్వారా అంబేద్కర్ ఫోటో పెట్టలేదని , ఈ విషయాన్ని దళిత సంఘాలు అడిగితే దీని సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు అయ్యుండి భారత రాజ్యాంగం ముసాయిదా కమిటీ చైర్మన్ అయిన అంబేద్కర్ యొక్క గొప్పతనం గురించి విద్యార్థులు చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. తీర పోటో లేకుండా అంబేద్కర్ అవమానించిన ప్రధానోపాధ్యాయుడిపై వెంటనే కేసు నమోదు చేసి ప్రభుత్వం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ సంఘం సభ్యులు కొండన్ భరత్, బక్కి తిమ్మప్ప, కొక్కు నర్సింహులు, కొక్కుమల్లేష్ , రంగముల్ల రాజ్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను.. పరామర్శించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నవ తెలంగాణ - ఊట్కూర్

ఉట్కూర్ మండల కేంద్రంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహ్మద్ ఇర్ఫాన్ మృతిచెందాడు. నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి దేహన్ని పోస్టుమార్టం నిర్వహించారు. విషయం తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి అక్కడికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రమాదం జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి ఆర్థిక సాయాన్ని అందించారు. జరిగిన ప్రమాదంలో గాయాలపాలైన వారిని నిమ్స్ ఆసుపత్రికి మాట్లాడి, తరలించే ఏర్పాట్లు చేశారు.

పదిలో మంచి ఫలితాలు సాధించాలి

• ఉపాధి కల్పనాధికారి ప్రియాంక



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల్లో రోజువారీగా స్లిప్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిని ప్రియాంక తెలిపారు. బుధవారం గద్వాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఉర్దు) మీడియం, దౌదర్ పల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రంలో నిర్వహిస్తున్న స్లిప్ టెస్టును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు సాధించే దిశగా కృషి చేయడం జరుగుతుందని, ఇందు కోసం విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందన్నరు. ఇందులో భాగంగా ప్రతిరోజు జిల్లాలోని వివిధ పాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులతో పాటు, విద్యార్థుల మానసిక ధైర్యాన్ని పెంచే విధంగా ప్రేరణ క్లాసులును నిర్వహించి విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రతిరోజు ఉన్నత పాఠశాలలను సందర్శించి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.

నర్సరీలో మొక్కల పెంపకానికి శ్రీకారం

• ప్రణాళిక ప్రకారం నర్సరీలలో పనులు
• ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న అధికారులు



నవ తెలంగాణ - ఊట్కూర్

పర్యవరణ పరిరక్షణ గ్రామాలలో పచ్చదనంతో గ్రామాలు కలకలాడాలని అడవుల శాతం పెర గాలని ఆశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించింది. మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలలో నర్సరీలలో మొక్కలు పెంచడానికి పనులు కొనసాగుతున్నాయి . ప్రభుత్వ లక్ష్యాన్నికి అనుగుణంగా నర్సరీలు పనులు కొనసాగుతున్నాయి. అధికారులు ఎప్పటికప్పుడు నర్సరీలను పర్యవేక్షించి పనులను వేగవంతం చేయడంలో కృషి చేస్తున్నారు. వచ్చే ఏడాది 2025 నెలలో నిర్వహించే వన మహోత్సవాన్ని అధికారులు కార్యచరణ మొదలుపెట్టారు. లక్ష్యం ప్రకారం మొక్కలు పెంచడానికి సిద్ధం చేసేందుకు ప్రణాళికలు రూపొందించి కూలీల సిబ్బంది సూచనలు చేస్తూ అధికారులు పనులు చేపడుతున్నారు. మండలంలో 23 గ్రామ పంచాయతీలకు గాను 23 నర్సరీలు ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో నర్సరీలు ఐదువేల మొక్కలు పెంచడానికి ప్రణాళికతో పనులు చేపట్టి ముందుకు వెళ్తున్నారు. మండల వ్యాప్తంగా లక్ష 15 వేల మొక్కలు పెంచేందుకు ప్రణాళికాల ప్రకారం పనులు చేపడుతున్నారు. నర్సరీలను గ్రామ పంచాయతీ కార్యదర్శి , జాతీయ గ్రామీణ ఉపాధీమీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతినిత్యం పరిశీలించడం తోపాటు టెక్నికల్ అసిస్టెంట్ వారంలో మూడు నాలుగు సార్లు నర్సరీని పర్యవేక్షిస్తున్నారు. నర్సరీల్లో మొక్కలు పెంచడానికి పనులు వేగవంతంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికే నర్సరీలలో పాలిథిన్ సంచుల్లో (బ్యాగులు) మట్టి నింపి విత్తనాలు నాటి ప్రక్రియ పూర్తయిందని అధికారులు పేర్కొంటున్నారు. నర్సరీలో అవెన్యూ ప్లాంటేషన్ అవసరమైన మొక్కలతోపాటు రైతులకు రహదారులకు ఇరువైపుల నాటేందుకు పండ్లు, పూల మొక్కలు వాణిజ్య పరంగా లాభసాటిగా ఉండే విత్తనాలను సిద్ధం చేశారు.

జీ.పీలకు భూసారం బట్టి విత్తనాలు..

మండలంలోని 23 గ్రామపంచాయతీలలో ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన భూమి సారంను బట్టి విత్తనాలు పెట్టడం జరిగిందని ఏపీవో సత్య ప్రకాష్ అన్నారు. పండ్లు, పూలు, ఉసిరి మునగ , రేగి , నేరేడు , కానుగా , గులాబీ , అడవి తంగడి, సీమ తంగడి , మందారం , జామ , నిమ్మ , బొప్పాయి, నీడలిచ్చే మొక్కలు తదితర మొక్కలను పెంచేందుకు విత్తనాలు విత్తడం జరిగిందని పేర్కొన్నారు.

విత్తనాలు నాటే ప్రక్రియ పూర్తయింది : ఏపీఓ

మండలంలోని 23 నర్సరీలలో భూమి సారాన్ని బట్టి అవసరమైన మొక్కలు సిద్ధం చేయడానికి విత్తనాలు పెట్టే ప్రక్రియ పూర్తయిందని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో సత్య ప్రకాష్ తెలిపారు. ప్రతి నర్సరీలో 5000 తగ్గకుండా మొక్కలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే వన మహోత్సవాలలో మొక్కలు నాటేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని, ఎప్పటికప్పుడు నర్సరీలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు : షీ టీమ్ పోలీసులు



నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో షి టీమ్ పోలీసులు విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య మాట్లాడుతూ కళాశాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని, చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుంది. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యానాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలిపారు. ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మైనర్లు బైక్లను డ్రైవ్ చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు చెన్నయ్య, ప్రిన్స్ పాల్, లెక్చరర్స్, భరోసా టీమ్ ప్రమీల, దేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగం

• ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు 10వ తరగతి పాఠాలు సులభంగా అర్థమయ్యేలా 2 డీ .3 డీ యని మేషన్స్ తో క్యూ ఆర్ కోడ్ కలిగిన స్టడీ మెటీరియల్ విద్యార్థినీ విద్యార్థులకు చదువులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు .బుధవారం మండల కేంద్రంలో సాయంత్రం డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని ఆశాభవం వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు పదవ తరగతి పాఠాలు సులభంగా అర్థమయ్యేలా 2డీ, 3డీ యాని మేషన్స్ తో క్యుఆర్ కోడ్ కలిగిన స్టడి మెటీరియల్ ను విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేయటం జరిగిందన్నారు. త్వరలో రాబోయే పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సమయంలో అందరూ విద్యార్థులు ఈ అవకాశానికి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గోవింద్ రాజు ఎంఈఓ రామచంద్ర చారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యగ్నేశ్వర్ రెడ్డి ఎల్కోటి నారాయణరెడ్డి నాగిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కు శంకర్ లింగం ఆర్బత్ పెద్ద జట్రం రమేష్ దత్తు అజీమ్ పులిమామిడి గ్రామ మాజీ సర్పంచ్ సూరయ్య గౌడ్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయుల బృందం విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు, స్కూటీ ఢీకొని.. ముగ్గురికి తీవ్ర గాయాలు

• చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యంలో ఒకరి మృతి



నవ తెలంగాణ - ఊట్కూర్

ఆర్టీసీ బస్సు స్కూటీ ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా అందులో ఒకరు మృతి చెందిన సంఘటన బుధవారం మండల కేంద్రమైన ఉట్కూర్ చెక్ పోస్ట్ సమీపంలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ విధంగా ఉన్నాయి ఉట్కూర్ గ్రామానికి చెందిన షహబాజ్ .ఇర్ఫాన్. సఫయత్ ముగ్గురు స్కూటీ(యాక్టివా) ద్విచక్ర వాహనంపై ఎక్కి చెక్ పోస్ట్ వైపు వెళ్తుండగా ఆర్టీసీ బస్సు స్కూటీ (యాక్టివా) ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి విషయం తెలుసుకున్న గ్రామస్తులు గాయలైన వారికి వెంటనే నారాయణపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుండి మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు మహబూబ్ గర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో షఫాయత్ కు చికిత్స నిర్వహిస్తున్నట్లు సమాచారం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది మరో ఇద్దరైనా ఇర్ఫాన్ (19) కు షాహబాజ్ కు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో షాద్ నగర్ సమీపంలో ఇర్ఫాన్ మృతి చెందాడు. మృతి దేహాన్ని స్వగ్రామమైన ఊట్కూర్ కు తరలిస్తున్నట్లు సమాచారం షాహ బా జ్ హైదరాబాద్ లోన్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం ప్రమాదం జరిగిన వారిలో ముగ్గురు ఒకే క్లాస్ మెంట్ లు ఇర్ఫాన్ మృతి చెందడం పట్ల అలాగే ఇద్దరు తీవ్ర గాయాలు కావటం పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

• మహిళా శిశు సంక్షేమ అధికారి సునంద



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బాలలు మత్తుపదార్థాలకు అలవాటు పడకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వాటి వల్ల జరిగే అనర్థాలను తెలియపరచాలని జిల్లా మహిళా,శిశు సంక్షేమ అధికారి డి. సునంద అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో %-% బేటీ పడావో కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారతదేశంలో అబ్బాయిల సంఖ్య కంటే అమ్మాయిల సంఖ్య తక్కువగా ఉందని, బాలికల విద్య, ఆరోగ్య పరిరక్షణ, సమానత్వం అత్యంత అవసరమని వివరించారు. ఆడ పిల్లలు సరైన పోషకాహారం తీసుకోవడం, ఆరోగ్యంగా ఉండడం ఎంతో ముఖ్యమని, సమయానికి సరైన ఆహారం తీసుకుంటే, శారీరకంగా, మానసికంగా బలంగా ఉండవచ్చని ఆమె తెలిపారు. సమాజంలో అన్ని రంగాల్లో స్త్రీలు రాణించేందుకు విద్య అత్యవసరమని, బాలికలు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండని బాలికలు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, ఎక్కడైనా ఇలాంటి ఇలాంటి సంఘటనలు జరిగితే చైల్డ్ లైన్ 1098 కి కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఇట్టి సమాచారాన్ని గోప్యంగా ఉంచి, బాధిత బాలికల భవిష్యత్తును రక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా మత్తు పదార్థాలకు డ్రగ్స్, దూరంగా ఉండాలని, గద్వాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు గాని, వ్యాపారం చేస్తున్నట్లు గాని తెలిసినట్లయితే 1908 టోల్ ఫ్రీ నంబర్ కి ఫిర్యాదు చేయాలని తెలిపారు.పిల్లలు చదువు మానేసి పొలాల్లో, మెకానిక్ షాపుల్లో, హెూటళ్లలో లేదా ఇతర కూలీ పనుల్లో కనిపించిన వెంటనే 1098 కి కాల్ చేసి అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెడ్ మాస్టర్ విజయలక్ష్మి, డి.హెచ్.ఈ.డబ్లు నాగరాజు, ఎన్.జి.ఓ విద్యుల్లత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మిర్చి బస్తాలకు నిప్పు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అయిజ మండలంలోని, తొత్తినోని దొడ్డి గ్రామానికి చెందిన భార్కి భీమన్న మిర్చి బస్తాలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. సోమవారం మధ్యాహ్నం తనకున్న 3 ఎకరముల పొలంలో పండించిన మిర్చి పంటను మార్కెట్‌కు తీసుకువెళ్లేందుకు బస్తాల్లో నింపారు. భోజనం చేసేందుకు ఇంటికి వెళ్లి గంట తరువాత వచ్చి చూస్తే బస్తాలకు నిప్పంటుకుని మండుతున్నాయి. వెంటనే మంటలను ఆర్పగా 10 క్వింటాళ్ల వరకు కాలిపోయినట్లు రైతు తెలిపారు. ఈ సంఘటనపై అయిజ తహసీల్దార్‌కు బుధవారం ఫిర్యాదు చేసినట్లు రైతు భీమన్న తెలిపారు.

ఆలయాలను దర్శించుకున్న మాజీ మంత్రి

నవతెలంగాణ-అలంపూర్

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను బుధవారం మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార్ సాదర స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

420 దొంగహామీలు ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డదారిలో అధికారంలోకి వచ్చి గురువారం 420 రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలమేరకు.. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందనీ రాష్ట్ర నాయకులు విజయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

తహసీల్దార్‌కు - సన్మానం



క్రిష్ణ :

మండల కేంద్రానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ బీ వెంకటేష్ ను బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి , కాంగ్రెస్ నాయకుడు వాకిటి భీమశాంకర్ బుధవారం సన్మానించారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆయను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బి వెంకటేష్ ను శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉజ్జెలి కృష్ణ, కద్రు మారెప్ప, జంపకొల అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
గురువారం | జనవరి 30, 2025 | www.navatelangana.com

రాష్ట్రస్థాయిలో పోలీసుల ప్రతిభ

• అభినందించిన ఎస్పీ శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పోలీస్ అమరవీరుల దినోత్సవం (అక్టోబరు -21 -పోలీస్ ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో జిల్లా నుంచి పాల్గొని మొదటి స్థానంలో నిలిచిన సాయుధ దళ కానిస్టేబుల్ మల్లికార్జున నాయుడును ఎస్పీ టీ. శ్రీనివాస రావు బుధవారం తన ఛాంబర్ లో ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పీసీ టు ఏఎస్ఐ కేటగిరి, ఎస్ఐ అండ్ పై స్థాయి ర్యాంకు కేటగిరి లలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి మంగళవారం రాష్ట్ర డీజీపీ జితేందర్ క్యాష్ రివార్డ్ (చెక్) అందజేశారు. అందులో భాగంగా ఏఎస్ఐ కింది స్థాయి అధికారులకు కేటగిరి అంశమైనటువంటి సమాజంలో పోలీస్ ప్రతిష్టను పెంపొందించుటలో నా పాత్ర అనే అంశంపై రాసిన వ్యాసానికి మొదటి స్థానంలో నిలచిన మల్లికార్జున్ నాయుడును డీజీపీ జితేందర్‌చే రివార్డ్ క్రింద మొదటి బహుమతి రూ.25 వేల చెక్‌ను అందుకున్నాడు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకు రావడం సంతోషకరమని, మల్లికార్జున్ నాయుడును ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో ఆర్. ఐ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వాహనాలకు బహిరంగ వేలం

• ఎస్పీ శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పోలీస్ తనఖీలలో పట్టుబడి ఎవరూ గుర్తించ లేని (స్క్రాబ్) వాహనాలకు గురువారం (30.01. 2025) ఉదయం 09:00 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. ఆబాండెడ్ వాహ నాలుగా ఉన్న 73 (స్క్రాబ్) వాహనాలకు గద్వాల పీజేపీ క్యాంప్ లోని పోలీస్ సాయుధ దళ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వాహనాలను బాధితులు గుర్తించి తీసుకెళ్ళేందుకు ఇచ్చిన గడువు ముగిసి నందున వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో గల 73 ద్వి చక్ర (స్క్రాబ్) వాహనాలను జిల్లా కేంద్రం లోని పోలీస్ సాయుధ దళ కార్యాలయం ఆవరణంలో ఉంచడం జరిగిందని, వేలంలో పాల్గొనదల్చిన వారు ఈ రోజు సాయంత్రం వరకు వేలం వేసే వాహనాలను చూసుకొని సాయంత్రం వరకు రూ.200 ఎంట్రీ ఫీజు చెల్లించి, పేరు నమోదు చేసుకొని , బహిరంగ వేలం లో ఆసక్తి గల బిడ్డర్స్ గురువారం సాయంత్రం వరకు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ తో వేలంలో పాల్గొనాలని పేర్కొన్నారు. వివరాలకు ఆర్. ఐ 87126 70281ను సంప్రదించాలని ఎస్పీ సూచించారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ



నవతెలంగాణ - మల్దకల్

బుధవారం పీఎస్ మల్దకల్ ఎస్సీ, పీఎస్ పెద్దదొడ్డి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాశాఖ అధికారి జీ సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, మెనూ ప్రకారం వండాలని, పాఠశాలలోని రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేయడం తోపాటు వంట ఏజెన్సీ వారికి క్లుప్తంగా వివరించారు . ఈ కార్యక్రమంలో పెద్ద దొడ్డి ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య , ఉపా ధ్యాయులు నాగరాజు ,చక్రధర్, మల్దకల్ ఎస్సీ ప్రధానోపాధ్యాయులు పద్మ ఉన్నారు.

నేడు ఛలో గద్వాల


• ఎమ్మార్పీఎస్ కే టీ దొడ్డి మండల ఇన్‌చార్జీ గువ్వలదిన్నె జంబయ్య మాదిగ



నవతెలంగాణ - ధరూర్/ గట్టు

కే టీ దొడ్డి మండలంలోని ఇర్కిచేడు గ్రామంలో బుధవారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు లక్ష్మణ్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కే టీ దొడ్డి ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి గువ్వల దిన్నెజంబయ్య మాదిగ పాల్గొని మాట్లాడుతూ. ఈ నెల 30వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని, అదేవిధంగా జిల్లా కేంద్రంలో లక్ష డబ్బులు.. వెయ్యి గొంతులు మినీ కళా ప్రదర్శనకు గట్టు మండలంలోని అన్ని గ్రామాల మాదిగలతో ఇందువాసి మాదిగ సోదరులు ప్రతి ఒక్కరూ డప్పులు చేత పట్టుకొని గద్వాల నడిబొడ్డున దద్దరిల్లించే విధంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో లక్ష డబ్బులు వెయ్యి గొంతులు మినీ కళా ప్రదర్శనకు గట్టు మండలంలోని అన్ని గ్రామాల మాదిగలతో మాచర్ల మాదిగ సోదరులు కూడా ప్రతి ఒక్కరూ డప్పులు చేత పట్టుకొని గద్వాల నడిబొడ్డున దద్దరిల్లించే విధంగా ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇర్కిచేడు గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు లక్ష్మణ్,కళాకారుల సంఘం జిల్లా నాయకులు డప్పు రంగస్వామి, తిప్పయ్య,జయన్న, అంజి,ముని, బస్వారాజ్, నర్సింహా, మధు, సిద్దప్ప, సుధాకర్, రమేష్, యల్లప్ప, సింతలయ్య, నర్సింలు, చిన్న నర్సింలు, వై నర్సింలు, ప్రకాష్, యేసయ్య, టైగర్, జై కృష్ణ, ఊరకుండు, ఎల్లన్న, రంగప్ప, హన్మంతు,ముకన్నా,జంగిలప్ప, రంగప్ప, వన్నప్ప, టైలర్ నర్సింలు, భాస్కర్, ఆంజనేయులు, వీరేష్,హెూటల్ నర్సింహా,మసాలా జిందప్ప, జంగిలప్ప,చిన్న నర్సప్ప , ఆటో నర్సింహా, ఛత్రపతి, డీలర్ సాకే ప్రభుదాస్, 9వ వార్డ్ మెంబర్ శశికళ , హుస్సేన్ , మాజీ ఎంపీటీసీ తనయుడు ఏ ఆనంద్, వై హనుమంత్ , ఎమ్మార్పీ ఎస్ మాజీ గ్రామ అధ్యక్షులు జీ. సుందర్ రాజు , జి వీరేష్ , శివరాజు , రాజు , నరసింహులు , నరేష్ బాబు , విజేయ్ , వాసు, గ్రామ పెద్దలు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆరాధనోత్సవాలు



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని స్వయంబు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ప్రముఖ కర్ణాటక విద్వాంసులు శ్రీపురంధర దాసుల ఆరాధనో త్సవాలు ఘనంగా నిర్వహి ంచారు. వేద పాఠశాలలో గల శ్రీపురందర దాసుల విగ్రహానికి పంచా మృతాభిషేకాలు నిర్వహి ంచారు. అనంతరం శేషదాసుల సన్నిధానం నుంచి ఉత్సవ విగ్రహంతో రథోత్సవాన్ని తిమ్మప్ప స్వామి దేవాల యం వరకు నిర్వహించి పూజలు నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు మల్దకల్‌కు చెందిన వియల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. అమావాస్య సందర్భంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం హరికథలు ప్రముఖ భాగవతార్ హెచ్‌ఎం సుధాకర్ వినిపించగా హార్మోనియం ఎం. ఆంజనేయులు , తబల బండలయ్య సహకారం అందించారు. ఈ కార్యక్ర మంలో శేషదాసుల వంశీకులు దీరేంద్ర దాస్, శశాంక, మధుసూదనాచారి, రమేష్, ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, పట్వారి అరవిందరావు, ఆర్టీసీ డీఎం చంద్రశేఖరరావు మురళీమోహన్, గట్టు శ్యామరావు, మధుసూదన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, పెద్దపల్లి సీతారామిరెడ్డి, బాబురావు, శ్రవణ్, వెంకోబారావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఎల్‌ఓసీని కుటుంబ సభ్యులకు అందజేశారు. గద్వాల నియో జకవర్గం గద్వాల మండల పరిధిలోని గుంటి పల్లి గ్రామానికి చెందిన కె. హనుమంతు కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2లక్ష ఎల్ ఓ సీ ని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మున్నె స్వామి , నర్సింహులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ బీ.ఎం. సంతోష్ తెలిపారు. బుధవారం ఐ.డీ.ఓ. సీలోని తమ ఛాంబర్‌లో ఎం.ఏ.ఎల్.డీ. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ జాబ్ డ్రైవ్ గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత నైపుణ్యాన్ని పెంపొం దించుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని సూచిస్తూ, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యూలాండ్ లాబొరేటరీస్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో జనవరి 30 వ తేదీ ఉదయం 9:30 గంటలకు ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వర్చ్యువల్ క్లాస్ రూమ్ లో జాబ్ డ్రైవ్ నిర్వహిస్తారని తెలిపారు. ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ జాబ్ మేళాలో 18 నుంచి 23 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు ఇంటర్మీడియట్ (ఎంపీసీ, బైపీసీ), 2022, 2023, 2024 డిగ్రీ ఉత్తీర్ణత లేదా ఫెయిల్, 2021, 2022, 2023, 2024 బీఎస్సీ కెమిస్ట్రీ పాసైన వారు 2025 ఫైనల్ ఇయర్ విద్యార్థులు అర్హులు అని తెలిపారు. అభ్యర్థులకు తెలుగు భాషలో ప్రావీణ్యం, ఇంగ్లీష్ పై ప్రాథమిక అవగాహన అవసరమని అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు వార్షిక వేతనం రూ.2,00,000/- ఉంటుందని, అదనంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉన్నత విద్యకు ప్రత్యేక సహాయం, ఉచిత రవాణా సౌకర్యం, సబ్సిడీ క్యాంటీన్ భోజనం, రాత్రి షిఫ్ట్ అలవెన్స్ వంటి ప్రయోజనాలు కల్పించనున్నట్లు తెలిపారు. అర్హతలు కలిగిన ప్రతి అభ్యర్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు కళాశాల ప్రిన్సిపాల్ షేక్ కాలందర్ భాషా, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రాధిక, కళాశాల టీఎస్‌కేసీ సమన్వయకర్త సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట భద్రత..

ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు.



బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని గోదాంలో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను కలెక్టర్ సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు



సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా నిరవధిక సమ్మె

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇథనల్ కంపెనీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామ్‌రెడ్డి, అలంపూర్ నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే విజేయుడు, అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వడ్డేపల్లి శ్రీనివాసులు, వడ్డేపల్లి మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ గౌడ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని పల్లెల్లో చిచ్చు పెడితే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే నడ్డిగడ్డ మొత్తం ఉద్యమాలు మొదలు పెడు తామన్నారు. అలంపూర్ నియోజకవర్గం లోని రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో జీఆర్‌ఎఫ్ ఇథనాల్ కంపెనీ నిర్మాణాని వ్యతిరేకిస్తూ 7వ రోజు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు హాజరై రైతులకు మద్దత్తు తెలపారు. జీఆర్‌ఎఫ్ ఇథనాల్ కంపెనీ వదిలే వ్యర్థాలు మూలంగా పచ్చని పంట పొలాలకు, మను షులకు , జంతువులకు , నీరు వాతావరణం కలూషితమైపోతుందని అన్నారు.



దీంతో జీఆర్‌ఎఫ్ ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా అలంపూర్ నియోజకవర్గం రైతులకు మద్దత్తు తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

ఇష్టంతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి : డీఎస్పీ

నవతెలంగాణ - గట్టు

కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి చదివితేనే మన భవిష్యత్ బాగుంటుందని డీఎస్పీ మొగులయ్య అన్నారు. గట్టు మండలంలోని చాగదోన గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలోని మాజీ ఎంపీపీ విజయకుమార్ ఆధ్వర్యంలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు పదో తరగతికి పరీక్షకు సంబంధించిన మెటీరియల్స్ అందించేందుకు ఏర్పాటు చేసిన సమావేశానికి జోగులాంబ గద్వాల జిల్లా డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితేనే మనం బతకగలమని అన్నారు. విద్య అనేది ఒక ప్రభుత్వ ఉద్యోగి కే కాదు భవిష్యత్‌ను నేర్పిస్తుందని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక ప్లాన్ చేసుకొని ప్రతిరోజు ఒక టైం టేబుల్ చేసుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని స్వదియోగం చేసుకోవాలని అన్నారు. పిల్లల భవిష్యత్ తల్లిదండ్రులపై ఉంటుం దన్నారు. పదవ తరగతి పరీక్షలకు ఇంకా 45 రోజులు మాత్రమే ఉందని, అందులోనే పది రోజులు మనం తీసేసుకుంటే 35 రోజులు మాత్రమే మిగులుతుంది ఒక్కొక్క సబ్జెక్టుకి ఐదు రోజులు సమయం ఉన్నదని అన్నారు. ఎంత చదివితే అంతా మంచి



మా ర్కులు వస్తాయని, ప్రతిరోజు ఉదయం 4:30గంటలకు లేచి ప్రతిరోజు చదివితే ఏదన్నా సాధిం చవచ్చునని అన్నారు. ఆడపిల్లలకు 16 నుంచి 17 సంవత్సరాల కు సరికి చాలా చోట్ల మిస్సింగ్ కేసులు నమోదు అవుతున్నాయని, అంతేకాకుండా 16 సంవత్సరాలు వయసుకు వచ్చేపాటికి ఆడ పిల్లలకు పెళ్లిళ్ల చేసి తల్లిదండ్రుల బరువుని తీర్చుకోవాలని అనుకుంటున్నారని, అలా కాకుండా వారిని మంచిగా చదివిస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. అంతేకాకుండా పాఠశాల సమయంలో ఎవరూ కూడా పాఠశాలలోనికి ఇతరులు వెళ్ళ కూడదని, అలా వెళితే అక్కడున్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బంది పడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రతిరోజు జోగులాంబ గద్వాల జిల్లాలో ఏదో ఒకచోట ఒకరికి ఇద్దరుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందుతున్నారన్నారు. వాహన దారులు ఎల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయాలని సూచించారు. విద్యార్థులుచదివి ఉన్న స్థాయికి ఎదిగితేనే గామం,మండలం, విద్యార్థి తల్లిదండ్రులు పాటు విద్యను బోధించే ఉపాధ్యాయులకు పేరు సాధించిన వారవుతారన్నారు. ఒక గోల్ పెట్టుకొని చదివితేనే అప్పుడే గోల్‌ను సాధించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలోని ఎస్ఐ కేటీ మల్లేష్ , మాజీ ఉపసర్పంచులు శంకరన్న , ఆంజనేయులు గౌడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు , ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నపిల్లల్లో పోషకాహార లోపాన్ని తరిమికొట్టాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ - గట్టు

చిన్నపిల్లల్లో పోషకాహార లోపాన్ని తరిమి కొట్టాలని ఎంపీడీవో చెన్నయ్య అన్నారు. మండల మహిళా సమైక్య భవనంలో బుధవారం జరిగిన పోషణ లోపం తగ్గించడం , నివారణ చర్యలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎంపీడీఓ పాల్గొని మాట్లాడుతూ పోషకాలు లోపం ఉన్న పిల్లలు అనేక వ్యాధులు సంభవించి మృతి చెందుతున్నారన్నారు. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలు పోషణ లోపం ఎక్కువగా సంభవిస్తున్నట్టు గణంకాలు సూచిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమాలు చేయడం ఎంతో కీలకం అని పిల్లలు సరేనా ఆహార పద్ధతులను పాటించకపోవడం ఆరోగ్య సేవలో జాప్యం కుటుంబంలో ఆహార భద్రత పేదరికం అపరిశుభ్రత ప్రధాన కారణాలు అని, దీని తీవ్రత స్థానిక ఉండే విద్య అక్షరాస్యత ఆర్థిక ప్రగతి ,పర్యావరణం, భౌగోళిక, వ్యవసాయ,సాంస్కృతిక సామాజిక సమస్యలతో



ముడిపడి ఉన్నదని అన్నారు. గ్రామస్థాయిలో వీటిపై పనిచేస్తున్న సిబ్బంది అందర్నీ సమన్వయపరుస్తూ ఒక సమ్మిళితమైన కార్యక్రమం నిర్వహించే ఆస్కారం ఎంతైనా ఉందన్నారు. పిల్లల జీవితాల్లో మొదటి 1000 రోజులు చాలా ముఖ్యమైనవి, ఈ దశలో బిడ్డ శరీర పెరుగుదల, మానసిక అభివృద్ధి అత్యంత వేగంగా ఉంటుందని, ఈ వెయ్యి రోజులే బిడ్డ జీవిత కాల ఆరోగ్య , శ్రేయస్సుకు పునాది అన్నారు. పోషణ లోపాన్ని నిర్మూలించడానికి అందరూ బాధ్యత వహించి కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం రుతమ్మ, ఏపీఎం అన్నపూర్ణ , ఎంపీఓ రవి కుమార్, ఇన్‌చార్జీ ఏపీఎమ్ జ యా కర్ , సీసీలు రామకృష్ణ, దేవదాసు , ఆంజనేయులు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాల..
దరఖాస్తుల గడువు పొడిగింపు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

2024- 25 సంవత్సరానికి గాను గద్వాల జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రవేట్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థులు ప్రీ పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తు తేదీని మార్చి 31 వరకు పొడిగించినట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద గురువారం ఒక ప్రక టనలో తెలిపారు. ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థుల వివరాలను ఆన్ లైన్ వెబ్సైట్ telangana epass.gov.inలో దరఖాస్తు చేయాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న సంబంధిత ధ్రువపత్రాలను జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం రూం.నెం. 33 లో అందజేయాలని పేర్కొన్నారు. మిగితా సమాచారం కోసం సెల్. 9440170160 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ద్విచక్రవాహనాలు ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - మల్దకల్



మల్దకల్ నుంచి వస్తున్న బైకు సద్దలోని పల్లి నుంచి వస్తున్న బైక్‌లు సద్దలోని పల్లి గ్రామ శివారులో కాల్వ దగ్గర గురువారం ఉదయం 10 గంటల సమయంలో రెండు ఢీకొని.. సద్దలోని పల్లి గ్రామానికి చెందిన సంకటి గోపాల్ కొడుకు లవన్నకు తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటీన 108 ఫోన్ చేసి అంబులెన్స్‌లో గద్వాల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు ఇంకా తేలియాల్సి ఉంది.

కలెక్టర్‌కు వినతి



నవ తెలంగాణ - గట్టు

గట్టు మండలంలోని ముచోనిపల్లి గ్రామంలోని ఎంపీహెచ్ఎస్ ఆవరణలో గుడి నిర్మాణం చేపట్టవద్దని ఆ గ్రామస్తులు కలెక్టర్‌కి గురువారం వినతిపత్రం అందజేశారు. నూతనంగా గుడి నిర్మించవద్దని గతంలో కూడా ఎన్నోసార్లు ఎంఈఓ, డీఈఓ కి ఫిర్యాదు చేసిన ఫలితం లేక పోయిందని, దీంతో కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. వెంటనే పాఠశాల ఆవరణలో పిల్లలకు ఆట స్థలం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.స్థానిక ఉపాధ్యాయులు కూడా పట్టించుకోకుండా ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్కడ నిర్మాణం చేయడం ఏమిటని ప్రశ్నించారు. గుడి నిర్మాణం వేరే స్థలం లో నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండరి సునంద్, ఆర్ ఎస్ పీ టీం అధ్యక్షుడు, కొమ్ముల ప్రవీన్ తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షుడు, ముచినిపల్లి గ్రామస్తులు భాస్కర్, దేవేంద్ర, సుమన్, ప్రభాస్, ఇజ్రాయేల్, మధు, అశోక్, పౌలు, గోవిందు, మరెన్న యేసురాజు, రాజు తదితులు పాల్గొన్నారు.

వచ్చేనెల 4న ఎల్కూర్ పెద్దమ్మ తల్లి దేవర

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని ఎల్కూర్ గ్రామంలో ఫిబ్రవరి 4వ తేదీన జరిగే పెద్దమ్మ తల్లి దేవరకు ఆ గ్రామస్తులు బుధవారం బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ ను ఎల్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.నర్సింహులు, తిమ్మప్ప గ్రామస్తులతో కలిసి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాలలో మల్దకల్ మండల బీఆర్ఎస్ నాయకులు డి.శేఖర్ నాయుడు, శ్రీ రాములు,నాగరాజు,మునిన్నా,గంగన్న,హైదర్ బాషా, తిమ్మప్ప, నాగరాజు, ఆంజనేయులు, గ్రామ పెద్దలు , పార్టీ నాయకులు , కార్యకర్తలు, యూత్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు జంగం శేఖరయ్య,బంగీ దుబ్బన్న,తెలుగు బుచ్చన్న,దేవర్ల చిన్న తిమ్మన్న,ర్యాలంపాటి నాగన్న పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - గట్టు

అమావాస్య సందర్భంగా మండలంలోని మాచర్ల గ్రామంలో లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో బుధవారం పీజీ పుష్పవతి ఉమాపతి వారి కుమారుడు తిరుమలేష్ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారికి అభిషేకం నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం రెండు గంటలకు అన్నదానం చేశారు.